# <u>పత్రికా ప్రకటన</u>

జిల్లా విద్యాశాఖాధికారి మరియు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు అధికారి కార్యాలయంకుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాPM SHRI పాఠశాలల్లో అతిథి ప్రత్యేక అవసరాల విద్యావేత్తల (Guest Special Needs Educators) తాత్కాలిక నియామకాలు – దరఖాస్తుల ఆహ్వానం

సమగ్ర శిక్ష, తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం, హైదరాబాద్ వారు జారీ చేసిన **Proc. Rc. No.1058752/PM-SHRI/T8/IE/2026, తేదీ: 24.09.2026** ప్రకారం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని గుర్తించబడిన **PM SHRI పాఠశాలల్లో Guest Special Needs Educators** ను తాత్కాలిక ప్రాతిపదికన నియమించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

**<u>ఖాళీల వివరాలు:</u>** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు మొత్తం **14 మంది Guest Special Needs Educators** అవసరం ఉన్నది.

| **వివరాలు** | **సంఖ్య** |
|---|---|
| PM SHRI పాఠశాలలు – DDO Code కలిగినవి | 8 |
| PM SHRI పాఠశాలలు – DDO Code లేనివి | 6 |
| **మొత్తం** | **14** |

రాష్ట్ర కార్యాలయం జారీ చేసిన అనుబంధ పట్టికలలో కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు పై విధంగా **8 + 6 = 14** మంది Guest Special Needs Educators అవసరంగా చూపబడింది.

**<u>నియామక కాలం:</u>** ఎంపికైన అభ్యర్థులను **నవంబర్ 2026 నుండి మార్చి 2027** వరకు **5 నెలల కాలానికి** తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడతారు. ఈ నియామకం పూర్తిగా తాత్కాలికమైనది మరియు భవిష్యత్తులో శాశ్వత/క్రమబద్ధమైన నియామకానికి ఎటువంటి హక్కును కల్పించదు.

**<u>గౌరవ వేతనం:</u>** ఎంపికైన Guest Special Needs Educator కు నెలకు:**₹16,500/- (రూపాయలు పదహారు వేల ఐదు వందలు మాత్రమే)** గౌరవ వేతనంగా చెల్లించబడుతుంది.

**<u>అర్హతలు:</u>** రాష్ట్ర మార్గదర్శకాల ప్రకారం క్రింది లేదా సమానమైన నిర్దేశిత ప్రత్యేక విద్యా అర్హతలు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు:

- B.Ed. (Special Education)
- B.Ed. (General) తో పాటు Special Education Diploma

- Special Educationలో PG Diploma
- B.Ed. (Special Education) / సంబంధిత ప్రత్యేక విద్యా అర్హతలు
- RCI గుర్తింపు పొందిన సంబంధిత ప్రత్యేక విద్యా అర్హతలు
- రాష్ట్ర మార్గదర్శకాలలో పేర్కొన్న ఇతర అర్హతలు.

**అభ్యర్థులు సంబంధిత నిర్దేశిత అర్హతలను కలిగి ఉండాలి.**

**విధులు**

ఎంపికైన Guest Special Needs Educators క్రింది విధులు నిర్వహించవలసి ఉంటుంది:

1. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను (CWSN) గుర్తించడం, అంచనా వేయడం.
2. ప్రత్యేక విద్యా సహాయం మరియు అవసరమైన విద్యా జోక్యాలను అందించడం.
3. CWSN విద్యార్థుల నమోదు, కొనసాగింపు మరియు విద్యా పురోగతికి సహకరించడం.
4. IERPలు, ప్రధానోపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేయడం.
5. అవసరమైన సేవలు/సౌకర్యాలను CWSN విద్యార్థులకు అందేలా సహకరించడం.
6. విద్యార్థుల సంబంధిత రికార్డులు మరియు అవసరమైన విద్యా ప్రణాళికలను నిర్వహించడం.
7. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు CWSN విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడం.
8. భవిత సెంటర్లలో మాత్రమే పనిచేయాలి.

**దరఖాస్తుల సమర్పణ:** అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత నమూనాలో దరఖాస్తును, అవసరమైన విద్యార్హతలు, RCI నమోదు, అనుభవ ధృవపత్రాలు మరియు ఇతర సంబంధిత ధృవపత్రాల స్వీయ ధృవీకరించిన ప్రతులతో సమర్పించాలి.

**దరఖాస్తుల సమర్పణ చివరి తేదీ:** 11/10/2026

**దరఖాస్తు సమర్పించవలసిన స్థలం: జిల్లా విద్యాశాఖ కార్యాలయం కుమరంభీం ఆసిఫాబాద్ idoc S -17**

సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 8331838345

ఈ క్రింది website ద్వారా ఆన్లైన్ లో అప్లై చేసుకోగలరు https://asifabad.telangana.gov.in/ మరియు ఆఫ్లైన్ ద్వార హార్డ్ కాపీస్ జిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యాలయంలో సమర్పించగలరు .దీనితో పాటు అప్లికేషన్ జత పరచనయినది .

విద్యాశాఖాధికారి
**కుమరంభీం ఆసిఫాబాద్**
30/09/2026

**గమనిక:** నిర్ణీత గడువు తర్వాత అందిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవు. ఎంపిక ప్రక్రియ రాష్ట్ర సమగ్ర శిక్ష మార్గదర్శకాలు మరియు నిర్దేశిత అర్హతల ప్రకారం నిర్వహించబడుతుంది.